క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అబ్దుల్లాపూర్‌మెట్: నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీసీపీఐ పార్టీ అభ్యర్థి కొంతం మాధవరెడ్డి కోరారు. బుధవారం పెద్దఅంబర్‌పేట పురపాలక కేంద్రంలో ఆయన ప్రచారం చేపట్టారు. టీసీపీఐ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నానంటూ తమ పార్టీ గుర్తు అల్మారా(బీరువా)కు ఓటువేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

ప్రాణం తీసిన అతివేగం

రోడ్డు ప్రమాదంలో బైకిస్టు దుర్మరణం

ఇబ్రహీంపట్నం రూరల్: అతివేగంతో విద్యుత్ పోల్‌ను ఢీకొట్టిన ఓ బైకిస్టు దుర్మరణం చెందిన సంఘటన బుధవారం ఆదిబట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన ప్రమోద్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో నివాసం ఉంటూ కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం తెల్లవారుఝామున ప్రమోద్ జయసూర్య పట్నం నుంచి నాదర్‌గుల్ రోడ్డులో బైక్‌పై అతి వేగంగా వస్తుండగా రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ప్రమాదంలో ప్రమోద్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న ఓరియంటేషన్ డే



వేడుకల్లో పాల్గొన్న జయంత్‌నాయుడు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని గుంతపల్లిలో గల అవంతి విద్యాసంస్థల ఆవరణలోని అవంతి ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం నూతనోత్సాహంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హెచ్ఎంఏ ప్రెసిడెంట్ జయంత్‌నాయుడు, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కార్యదర్శి రంగారావు...హెచ్‌సీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ సప్నాసింగ్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత వ్యాపార దిగ్గజాలు విద్యార్థుల నుంచి ఎలాంటి నైపుణ్యాలను ఆశిస్తున్నారు అనే విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



చరణ్ (ఫైల్)

మంచాల: మనస్థాపానికి గురై ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచాల మండలం కాగజ్‌ఘాట్‌లో బుధవారం చోటు చేసుకుంది. మంచాల సీఐ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. కాగజ్‌ఘాట్ గ్రామానికి చెందిన మచ్చ చరణ్ (17) ఇబ్రహీంపట్నంలోని దివ్యాంజలి కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. మార్కులు తక్కువ రావడంతో మనస్థాపానికి గురై బుధవారం సిరి వెంచర్ పక్కనే పల్లె ప్రకృతి వనంలో ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు అందజేసిన సమాచారం మేరకు పోలీసులు శవానికి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం వారి బంధువులకు మృతదేహాన్ని అందజేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంట ఎండిపోతోంది

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- వట్టిపోతున్న బోరుబావులు
- పరిహారం ఇవ్వాలంటున్న రైతన్నలు



ఆరుట్లలో ఎండిపోయిన వరిచేను

మంచాల: ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో భూగర్భజలాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. దీనికి తోడు వర్షపాతం లోటుతో చేతికి వచ్చిన వరిపంట ఎండుముఖం పడుతోంది. దీంతో ఆరుగాలం కష్టపడి పంటను పండించిన రైతన్నకు దిక్కుతోచని దుస్థితి నెలకొంది. రంగారెడ్డి జిల్లాలో సాధారణ వరి సాగు విస్తీర్ణం లక్షా 60వేల ఎకరాలు. ఈ వర్షాకాలంలో జిల్లాలో 86వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. నాట్లు వేసిన నాటి నుంచి నెలరోజుల వరకు బోరుబావులు బాగానే నీరందించాయి. అయితే నెలరోజుల నుంచి భూగర్భజలాలు తగ్గుముఖం పడుతుండటంతో వరిపంట చేతికి వచ్చే దశలో బావుల్లో నీరు ఉండటం లేదు. దీంతో పంట ఎండిపోయే పరిస్థిత నెలకొంది. దీంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎక్కువగా యాసంగి పంటలు ఎండిపోతుంటాయి. అయితే ఈ ఏడాది దానికి భిన్నంగా వర్షకాలంలో కూడా వరిపంట ఎండిపోవడం కరువు తీవ్రతకు నిదర్శంగా మారింది.

అయోమయంలో రైతులు..

మంచాల మండలంలోని బండలేమూర్, చెన్నారెడ్డిగూడ, జాపాల, అజ్జిన తండా, ఆరుట్ల, రంగాపూర్, చీదేడ్ తదితర గ్రామాల్లో వరిచేన్లు పొట్టకొచ్చి ఈనే దశలో ఎండిపోతున్నాయి. చేతికొచ్చిన వరిచేన్లు ఎండిపోవడం చూసిన రైతులకు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు నేడు అయోమాయంలో పడ్డారు. గతంలో ఎప్పుడూ కూడా వర్షాకాలంలో వరిచేన్లు ఎండిపోలేదు. ప్రస్తుతం వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో ఈ దుస్థితి దాపురించింది.

ట్యాంకర్లతో నీరు పోస్తున్నాం



నాకు ఎకరంన్నర పొలం ఉంది. రెండు బోర్లు ఉన్నాయి. ఈ ఏడాది ఒక ఎకరం వరిపంట సాగు చేశాను. పంట చేను బాగానే కాచింది. వరిపంట చేతికి వచ్చింది. రెండు వారాల నుంచి బోర్లు ఎండిపోయాయి. ఏం చేయాలో దిక్కుతోచని దుస్థితి. ట్యాంకర్ల ద్వారా నీళ్లు కొనుగోలు చేసి వరిపంటకు పోస్తున్నాం. – లాలునాయక్, బండలేమూర్, మంచాల

పరిహారం ఇవ్వాలి



అప్పులు చేసి వరి పంట సాగు చేశాను. సరిపడా వర్షాలు కురవకపోవడంతో 90 శాతం పంటలు ఎండిపోయాయి. ఏం చేయాలో అర్థం కావడంలేదు. బోరుబావుల్లో సైతం నీరుఉండటం లేదు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి. – వెంకటేష్, రైతు, చెన్నారెడ్డిగూడ

నెల రోజులు కష్టపడండి..

- కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

ఐదేళ్లు సేవ చేస్తా

అబ్దుల్లాపూర్‌మెట్: అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపు కోసం ఒక్కనెల రోజులు కష్టపడితే.. వచ్చే ఐదేళ్లు మీకు కష్టం రాకుండా చూసుకుంటానని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. పెద్దఅంబర్‌పేట పట్టణ కేంద్రంలోని ఇందిరా గార్డెన్స్‌లో మంగళవారం రాత్రి కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు 400మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మల్‌రెడ్డిరంగారెడ్డి హాజరయ్యారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్దఅంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే జరిగిన అభివృద్ధే తప్ప తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమనన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తనను ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలందరి కష్టాల్లో పాలుపంచుకుని, కడుపులో పెట్టుకున్నానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి పెద్దఅంబర్‌పేటపై సవితితల్లి ప్రేమను చూపిస్తూ.. అభివృద్ధి జరగకుండా అడ్డుకున్నాడని, ఆయనొక అసమర్థుడు అంటూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్, పెద్దఅంబర్‌పేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆరోపించారు. వైస్‌చైర్‌పర్సన్ చామ సంపూర్ణ, కౌన్సిలర్లు రాజేందర్‌ముదిరాజ్, మురళీధర్‌రెడ్డి, దీపిక, జయశ్రీరాజు, అనురాధ, అనుపమ, మాజీ జెడ్పీటీసీ క్రిష్ణాగౌడ్, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పెంటయ్య, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని మజీద్‌పూర్ గ్రామ ఎంపీటీసీ బాలమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ జగన్‌గౌడ్, వార్డుసభ్యుడు కిరణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు 50మంది బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం పీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, రమేష్, వార్డు సభ్యులు శ్రీశైలం, రమేష్, రజితభాస్కర్, నాయకులు వెంకట్‌రెడ్డి, మేఘనాథ్, శ్రీధర్‌గౌడ్, అక్రంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్: మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

హస్తంగూటికి కౌన్సిలర్..

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ 2వ వార్డు కౌన్సిలర్ నీళ్ల బానుబాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు యువనాయకులు దారు రాఘవేందర్ కూడా పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంచాల మండలంలో...

మంచాల: మంచాల మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు, ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో మంచాల మండలంలోని లోయపల్లి, ఆరుట్ల, తిప్పాయిగూడ, ఎల్లమ్మ తండా, బోడకొండ, నోముల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు హస్తంగూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బోడకొండ సర్పంచ్ ఆలివేలు బుచ్చానాయక్, ఆరుట్ల ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు హున్నానాయక్, మాజీ సర్పంచ్ మంగ, మాజీ సర్పంచ్‌లు యాదయ్య, మోహన్‌నాయక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు సలాం, నాయకులు మాసయ్య, ధనుంజయ్య, మల్ల చంద్రయ్య, యాదయ్యగౌడ్, అశ్వల బాలరాజ్, ఏల్లేష్, సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భూపతిగళ్ల మహిపాల్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ నాయకులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: గ్రామాల్లో చేతి గుర్తుపై ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు బుధవారం మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు అంగోత్ వెంకటేష్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లిలో మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతినాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరవింద్‌నాయక్, నాయకులు రాజారెడ్డి, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



కడ్తాల్: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం సీతారాం నగర్‌తాండా, పులుగోనిపల్లి తండాలో బుధవారం కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో గోలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, ఎంపీటీసీలు కుమార్, సరిత, సర్పంచ్‌లు లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

కడ్తాల్: అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆపార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తోందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం జెడ్పీటీసీ దశరథ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు దశరథ్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ వినోద్, గ్రామ అధ్యక్షుడు రాజు, నాయకుల వెంకటయ్యగౌడ్, గోపాల్, జంగయ్య, రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పాండునాయక్, చందులాల్, ప్రవీన్, శివ తదితరులు ఉన్నారు.సర్పంచ్ తులసీరాంనాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, పత్యా ఉన్నారు

జైపాల్‌యాదవ్ గెలుపించుకుందాం

తలకొండపల్లి: మరోమారు జైపాల్‌యాదవ్‌కు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని మాదాయిపల్లిలో బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాసుయాదవ్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్‌ను, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాసురెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ, సర్పంచ్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

సీఎం కేసీఆర్‌తోనే రాష్టం సుభిక్షంగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్‌లో ఆయన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవికుమార్, శ్రీకాంత్, విజయ్, గోవర్ధన్, వెంకటయ్య, జగన్, కృష్ణయ్య, శ్రీను, రాజు, అభిలాష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో ఉంటా



ఆర్థికసాయం అందజేస్తున్న దండెం రాంరెడ్డి

మంచాల: నిరంతరం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజాసేవా చేసిన తాను ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దండెంరాంరెడ్డి అన్నారు. మంచాల మండలం లోయపల్లిలో మృతిచెందిన కొర్ర కిషన్‌నాయక్ కుటుంబసభ్యులను బుధవారం ఆయన కలిసి ఓదార్చారు. అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థికసహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పూర్తిగా తనకు మద్దతు తెలుపుతున్నారన్నారు. అధిష్టానం బీఫాం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తామన్నారు. లేనిపక్షంలో ప్రజలందరి సహకారంతో ఖచ్చితంగా పోటీలో ఉంటామన్నారు. ప్రజలు ఆశ్వీరదిస్తే అసెంబ్లీకి పోతామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు.. రాజునాయక్, బాలునా యక్, రాజేష్, సాయి, నితిన్, హతీరాం, శివ, నర్సింహ, మల్లారెడ్డి, శ్రీను, నర్సింగ్, రాము, రాంబాబు, మదు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా

- కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్: ''నేను గెలిస్తే నాకు రాజకీయ వారసులు లేరు.. కార్యకర్తలే నా వారసులు, నా ప్రాణాలైన ఇచ్చి కార్యకర్తలను కాపాడుకుంటా'' అని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంస్థల నాయకులతో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎన్‌కౌంటర్లకే భయపడలేదని, అలాంటిది గుండాలకు భయపడతానా అని అన్నారు. నాతో తిరిగే కార్యకర్తల సమాచారం సేకరించి వారిని భయభ్రాంతులకు గురి చేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మధుయాష్కీ ఆరోపించారు. తాను పుట్టిన గడ్డ హయత్‌నగర్‌కు సేవా చేయాలనే ఉద్దేశంతో ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నాని, తనకు మద్దతు ఇచ్చి గెలుపునకు సహకరించాలని కోరారు.

బహిరంగ ప్రకటన (డాక్యుమెంట్లు పోయినవి)

నా క్లయింట్ వై. వెంకట్ రెడ్డి, నివాసం: ఫ్లాట్ నం. 250, బృందావన్ కాలనీ, లింగోజీగూడ, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా వారు లింగోజీగూడ నుండి దిల్‌సుఖ్‌నగర్‌కు ప్రయాణించుచుండగా మధురానగర్, హైదరాబాద్ వద్ద లక్ష్మీ సుమన రెసిడెన్సీలో గల ఫ్లాట్ నం. 104కి సంబంధించి నం. 3524/2001, తేది: 25-10-2001 ప్రకారం గల ఒరిజినల్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నారు. సదరు డాక్యుమెంట్ అతని కుమారుడు శ్రీ వై. మల్లికార్జున్ పేరున నమోదు చేయబడింది. సదరు డాక్యుమెంట్ 21-10-2023న టూ వీలర్‌పై ప్రయాణించేటపుడు పోయింది. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఏ వ్యక్తికైనా దొరికితే దానిని క్రింది సంతకందారుకు లేదా శ్రీ వై. వెంకట్ రెడ్డి, నివాసం: ఫ్లాట్ నం. 250, బృందావన్ కాలనీ, లింగోజీగూడ, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా వారికి అప్పగించవలసిందిగా కోరబడుతున్నారు. డాక్యుమెంట్ అప్పగించిన వారికి తగిన రివార్డ్ ఇవ్వబడును.

(వి. రంగా రెడ్డి) అడ్వకేట్
ఇం.నం. 11-8-148 (ఫ్లాట్ నం. 33 & 34) వికాస్ నగర్, సరూర్ నగర్,
హైదరాబాద్ - 500035.
ఫోన్ నం. 24047387 / 9848079418

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు



ఇబ్రహీంపట్నం రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్ : తెలంగాణ ప్రభుత్వ సహకారంతోనే ఆదిబట్లకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందేలా బహుళజాతి సంస్థలను తీసుకొచ్చామన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని మరోమారు తీసుకురావాలని చెప్పారు. అనంతరం కొంగరకలాన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా గోపగళ్ల కృపాకర్ దంపతులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్పొరేషన్ వైస్ చైర్మన్ వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆదిబట్లమున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ కళమ్మ జంగయ్య, కోఆప్షన్ సభ్యులు గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు జంగయ్య, బాబులు, కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. బుధవారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి, ఆ పార్టీ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పోల్కంపల్లికి చెందిన గౌడ సంఘం నాయకులు, బాచారంకు చెందిన నాయకులు, కొంగరకలాన్ బీఎస్పీ నాయకులు గోపగళ్ల కృపాకర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు శ్రీనివాస్, మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు నాంది అని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్ పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్, పోచారం, ఉప్పరిగూడలో బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కిషన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పోల్కంపల్లి ఎంపీటీసీ మంగ రవీందర్, భరత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మాధవి పాల్గొన్నారు.

మంచిరెడ్డి గెలుపుతోనే అభివృద్ధి

యాచారం: మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుతోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని యాచారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంతన్‌గౌరెల్లిలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యాచారం పీఏసీఎస్ వైఎస్ చైర్మన్ యాదయ్యగౌడ్, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు కిషన్‌నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శివలీల తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండలం నుంచి..

మంచాల: మంచాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సికిందర్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు భద్రీనాథ్ గుప్తా, నాయకులు రాము, జానీపాష, జంగయ్య పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని గెలిపించండి

తుర్కయంజాల్: అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని డీసీసీబీ వైస్‌చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కోరారు. బుధవారం తుర్కయంజాల్‌లోని 12వ వార్డులో కౌన్సిలర్ పుల్లగుర్రం కీర్తన విజయానందరెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, అశోక్, దాసుగౌడ్, బాబయ్య, కృష్ణ, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్‌తోనే అభివృద్ధి

- కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి



ప్రచార సభలో మాట్లాడుతున్న ఆచారి

మాడ్గుల: కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందని కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి అన్నారు. మాడ్గుల మండలంలోని కోలుకులపల్లి, మాడ్గుల, బాలుతండా నర్సాయిపల్లి, జయరామ్ తండా తదితర జీపీల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు పెద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, మల్లేష్ గౌడ్, వేంకటేష్ గౌడ్, శ్రీను పాల్గొన్నారు.

ఆచారిని గెలిపించాలి

ఆమనగల్లు: బీజేపీ కల్వకుర్తి అభివృద్ధి ఆచారిని గెలిపించాలని ఆమనగల్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ దుర్గయ్య కోరారు. ఆమనగల్లు పట్టణంలోని 13వ వార్డు శ్రీనివాస కాలనీలో నూతన బీజేపీ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్‌తో కలిసి దుర్గయ్య ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసకాలనీలో ఆచారికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, నాయకులు శ్రీశైలంయాదవ్, చంద్రయ్య, చెన్నకేశవులు, నర్సింహ, ఆనంద్, మక్తాల వెంకటయ్య, రాజు, పాషా, గిరియాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏర్పాటు తథ్యం..

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆచారిని గెలిపించాలని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్‌నాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని మైసిగండి, నేరేళ్లకోలు, చెన్నారం తండాల్లో వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రాందాస్‌నాయక్, పత్యా, రాజు, రమేశ్, రాకేశ్, కల్యాన్, శ్రీకాంత్‌నాయక్, రాజునాయక్, మునేశ్, నవీన్, మల్లేశ్, వినోద్, జగన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాషాయజెండా ఎగురవేస్తాం..

తలకొండపల్లి: తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొంటున్నారని బీజేపీ మండలాధ్యక్షుడు తిర్మణి రవిగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చుక్కాపూర్ బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల విశ్లేషణ–పార్టీ బలోపేతంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆచారికి ఓటు వేయించేలా కార్యకర్తలందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. రామకృష్ణ, మహేష్, మనీష్‌చారి, నరేష్ పాల్గొన్నారు.

నూతన నియామకం

ఇబ్రహీంపట్నం రూరల్: ఎంపీపటేల్‌గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పాశం సురేందర్‌గౌడ్‌ను నియమించినట్లు ఆదిబట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా బుధవారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎంపీపటేల్‌గూడలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. తండ్రి లక్ష్మీపతిగౌడ్ అడుగుజాడల్లో నడుస్తానన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పాశం లక్ష్మీపతిగౌడ్, భాస్కర్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. హస్తం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR

G.W.O.P.No. 87 of 2023

Between:
1. Sri Anemoni Srinivasulu, S/o. Anemoni Buchaiah, Aged about 42 years, Occ: Agriculture.
2. Smt. Annemoni Aruna, W/o. Annemoni Srinivasulu, Age about 32 years, Occupation: Housewife, Both R/o. H.No. 4-1, Talakondapaly Village & Mandal, Rangareddy District, Telangana. ....Petitioners

And

All Concerned ....Respondents

NOTICE

To,
All Concerned,

That the Petitioner has filed the above GWOP. 87/2023, That the Petitioner has filed the above O.P. under Section 8(2) and 29 of the Guardians and Wards Act 1890, to appoint his as guardian of his minor Son i.e., Annemoni Sai Ram and grant permission to sell open land bearing Plot No. 20, admeasuring 80 Sq.Yards. in Survey No. 22/1/A (part), situated at Talakondapally Village and Mandal, Ranga Reddy District and bounded by North: Shadnagar Road, South: Plot No. 21, East : Plot No. 19, West: Land of Veldanda Padmanabha Rao

All Concerned and the above case G.W.O.P. 87 of 2023 is posted to 17.11.2023. Therefore any person/s having any right or objection they may appear before the Hon'ble Court on 17.11.2023, at about 10.30 A.M. either in person or through an Advocate. Failing which the matter will be decided as per law.

//By Order of the court//

V. Pavan Kumar
Advocate
Office: 16-11-1629, Sripuram Colony, Saleem nagar, Hyderabad-36, Telangana.
Ph: 9666332111, 040-79697432.